# News Items in Various Daily News Papers on 11-11-2016

## In Namaste Telangana

సమీక్ష..

### ఐఆర్‌సీ సదస్సును విజయవంతం చేయాలి

వచ్చే నెల 15 నుంచి18 వరకు హైదరాబాద్ హైటెక్స్‌లో నిర్వహించే ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ (ఐఆర్‌సీ) 77వ వార్షిక సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ సదస్సు నిర్వహణ ఏర్పాట్లలో చిన్న పొరపాటు కూడా జరుగకుండా చర్యలు తీసుకోవాలని గురువారం న్యాక్‌లో జరిగిన రోడ్లు, భవనాలశాఖ అధికారుల సమీక్షలో చెప్పారు. వచ్చేనెల 16న కేంద్రమంత్రి గడ్కరీ మెగా ఈవెంట్‌ను ప్రారంభిస్తారని, సీఎం కేసీఆర్ కూడా పాల్గొంటారని తెలిపారు. ఐఆర్‌సీ సదస్సుకు తెలంగాణ వేదిక కానుండటంతో రహదారుల అభివృద్ధికి ఇంకా అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

ఘనంగా ఏర్పాట్లు: ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ సదస్సుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఐఆర్‌సీపై ఆయన సమీక్షించారు. రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్యం, బందోబస్తుపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సమీక్షలో రోడ్లు భవనాలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సునీల్‌శర్మ, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రిస్టినా జడ్ చొంగు, పోలీస్ జాయింట్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీలు గణపతి రెడ్డి, రవీందర్‌రావు, న్యాక్ డీజీ భిక్షపతి, జీహెచ్‌ఎంసీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

:హైదరాబాద్, నమస్తే తెలంగాణ



మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

Fri, 11 November 2016
epaper.namasthetelangaana.com/c/14555075

## In Andhra Jyothi

### హైదరాబాద్ వేదికగా ఐఆర్‌సీ సదస్సు

- డిసెంబరు 15-18 వరకు నిర్వహణ
- రోడ్ల అభివృద్ధిపై సమీక్షలు : తుమ్మల

హైదరాబాద్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రహదారుల అభివృద్ధి, భద్రతపై పర్యవేక్షించే ఐఆర్‌సీ(ఇండియన్ రోడ్ కాంగ్రెస్) 77వ వార్షికోత్సవాన్ని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల తెలిపారు. డిసెంబరు 15-18 వరకు హైటెక్స్ వేదికగా ఈ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందు కు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపా రు. గురువారం హైటెక్స్‌లో ఉన్నతాధికారులతో సమావేశమైన మంత్రి సదస్సు ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో సదస్సును నిర్వహించనుండడం సంతోషకరమని, ఈ అవకాశం ఇచ్చిన కేంద్రానికి, ఐఆర్‌సీకి కృతజ్ఞతలు తెలిపారు. సదస్సులో భాగంగా డిసెంబరు 16న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, సీఎం కేసీఆర్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో పలు రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి దాదాపు 3వేల మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. సీఎం కేసీఆర్ కృషితో తెలంగాణలో నూతనంగా 2600కిలోమీటర్ల జాతీయ రహదారులు మంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా రాష్ట్ర సలహా కమిటీని, ప్రిన్సిపల్ సెక్రటరీ(ఆర్ అండ్ బీ) చైర్మన్‌గా స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి జూపల్లి సమీక్ష సమావేశం

Fri, 11 November 2016
epaper.andhrajyothy.com/c/14555267

## In EENADU

# సమన్వయంతో రహదారులు

- అందుకు కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి
- రోడ్ల పనులపై మంత్రి తుమ్మల సమీక్ష

ఈనాడు, హైదరాబాద్: 'రహదారుల నిర్మాణంలో జిల్లాల్లోని వివిధ శాఖలతో సమన్వయ కమిటీలు నియమించుకోవాలి. మున్సిపల్, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటిపారుదల, టెలికం శాఖల అధికారులు ఆ కమిటీలో ఉండాలి. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సమన్వయ కమిటీలు ఉండాలి' అని రహదారులు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రహదారుల పనుల పురోగతిపై గురువారమిక్కడ నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ..'ఏయే ప్రాంతంలో రోడ్లు అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించారో ఆయా వివరాలను కమిటీలోని శాఖల అధికారులకు లిఖితపూర్వకంగా పంపాలి. ఆయామార్గాల్లో ఆ శాఖలు చేపట్టే పనులు ఉంటే వాటిని చేయాలని సూచించాలి. సమన్వయకమిటీల నియామకం విషయంలో



కలెక్టర్లతో సంప్రదించి ఏర్పాటు చేయాలి' అని సూచించారు. రహదారులను మెరుగుపరిచేందుకు వచ్చే నెలలో హైదరాబాద్‌లో జరిగే ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ)ని వేదికగా చేసుకోవాలన్నారు. సదస్సుల్లో చేసే తీర్మానాల్లో ఆచరణాత్మకమైన వాటిని గుర్తించి కార్యరూపంలోకి తీసుకొచ్చి దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. సదస్సు నిర్వహణ ఏర్పాట్లపైనా మంత్రి తుమ్మల సమీక్షించారు. సమావేశంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. మరోవైపు ఐఆర్‌సీ సదస్సు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రాజీవ్‌శర్మ అధికారులను ఆదేశించారు. సదస్సు ఏర్పాట్లపై సమీక్షలో సీఎస్ మాట్లాడుతూ..'సదస్సు సందర్భంగా వివిధ అంశాలపై సూక్ష్మప్రణాళిక రూపొందించాలి. అవసరమైన ప్రాంతాల్లో రహదారుల మరమ్మతులు చేసి, నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి'అని సూచించారు. రభశా ముఖ్యకార్యదర్శిసునీల్‌శర్మ, పోలీసు సంయుక్త కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పర్యాటకసంస్థ ఎండీ క్రిస్టినా, మెట్రోరైల్ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, పాల్గొన్నారు.




### వచ్చే నెల 15 నుంచి ఐఆర్‌సీ సదస్సు

ఇండియన్ రోడ్ కాంగ్రెస్(ఐఆర్‌సీ) 77వ సదస్సుకు హైదరాబాద్ వేదికగా ఎంపికైంది. వచ్చే నెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఏడాదికోసారి వివిధ నగరాల్లో నిర్వహించే సదస్సు 16 ఏళ్ల తర్వాత హైదరాబాద్‌లో నిర్వహించేందుకు కేంద్రం అంగీకరించింది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, సీఎం కేసీఆర్ సదస్సు ప్రారంభానికి ముఖ్యఅతిథులుగా హాజరవుతారు.

## In Mana Telangana

# వచ్చే నెల 15 నుండి హైదరాబాద్‌లో ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్

**మన తెలంగాణ / హైదరాబాద్ :** వచ్చే నెల 15 నుండి 18 వరకు 77వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం వేదిక కానుంది. ఈ సమావేశాల ఏర్పాట్లపై రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం నాడు మాధాపూర్ హైటెక్స్‌లోని న్యాక్ కేంద్రంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రహదారుల నిర్మాణానికి నిర్వహణ ప్రమాణాలను నిర్దేశించటం, సాంకేతిక మెళకువలను మెరుగు పరచడం, నిర్మాణ పద్ధతులను, నూతన యంత్రాల వినియోగం, పర్యావరణ హితమైన నిర్మాణం, పర్యావరణ హిత పదార్థాల వినియోగం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యంగా ప్రమాద రహిత ప్రయాణాలు, ఇంటిగ్రేటెడ్ రవాణా వ్యవస్థ ఏర్పాటు, ఇంధన పరిమిత వినియోగం, కార్బన ఉద్గారాలపై తగు నియంత్రణ, రీ సైక్లింగ్, నూతన నిర్మాణ పద్ధతులు, సహజ వనరుల వినియోగంపై నియంత్రణపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. రూ. 13,380 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 12790 కిమీ రహదారులను డబుల్ లైన్, ఫోర్ లైన్లుగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

www.manatelangana.news
మన తెలంగాణ
Fri, 11 November 2016
epaper.manatelangana.news

## In Andhra Prabha

# రోడ్ టెక్నాలజీపై మేధోమథనం

- హైటెక్స్‌లో భారీ ఏర్పాట్లు
- డిసెంబర్ 18న ఇండియన్ రోడ్ కాంగ్రెస్
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం
- మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరం మరో జాతీయ సదస్సుకు సిద్ధమవుతోంది. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సును కేంద్రప్రభుత్వం ఈసారి హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అనుమతించింది. కేసీఆర్ ప్రభుత్వం ఈ సదస్సు నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. డిసెంబర్ 15నుంచి 18వరకు జరిగే ఈ సదస్సుకు హైటెక్స్ వేదిక కానుంది. ఇంజనీర్లకు ,వృత్తి నిపుణులకు ఇండియన్ రోడ్ కాంగ్రెస్ ( ఐఆర్‌సి) మార్గనిర్దేశం చేయనుంది. నూతన నిర్మాణ పద్ధతులు, పర్యావరణ సంబంధిత అంశాలు,రహదారుల భద్రత, ప్రమాదాల నివారణ తదితర అంశాలపై ఐఆర్‌సీలో మేధోమథనం జరపనున్నారు. నాణ్యత ప్రమాణాలు, ఇతర సాంకేతికతలపై 77వ ఐఆర్‌సీలో పరిజ్ఞాన మార్పిడి జరగనుంది. ఈ సమావేశం అందించే ఫలాలు మెరుగైన రోడ్ల నిర్మాణానికి, మెరుగైన జీవన ప్రమాణాలకు ఎంతగానో ఉపకరిస్తాయని భావిస్తున్నారు. పర్యావరణ హితమైన నిర్మాణాలు, నిర్వహణ, ఇంధన పరిమిత వినియోగం, కార్బన్ ఉద్గారాలపై తగు నియంత్రణ, నూతన నిర్మాణ పద్ధతులు, రీసైక్లింగ్ పద్ధతులు, సహజ వనరుల వినియోగంపై నియంత్రణ, ఇంటిగ్రేటెడ్ రవాణ వ్యవస్థ,ప్రమాద రహిత ప్రయాణం తదితర అంశాలు సదస్సులో ప్రధాన అజెండాగా మారుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇపుడున్న 2600కి. మీ రోడ్లకు అదనంగా మరో 2600కి.మీ కొత్త జాతీయ రోడ్లనిర్మాణంజరగనుంది. రూ.13380 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో 12790 కి.మీ టూలైన్ రోడ్లను ఫోర్ లైన్ రోడ్లుగామార్చాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐఆర్‌సీ ఈ ప్రణాళికకు ఊతం ఇవ్వనుంది. జాతీయ రహదారుల ఇంజనీర్లు, పరిశోధకశాస్త్రవేత్తలు,కన్సల్టెంట్లు, ఇతర ప్రొఫెషనల్స్ , ఈ సమావేశాల్లో రోడ్స్ టెక్నాలజి, ఇతర సమస్యలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకోనున్నారు. దేశంలోని వివిధ నగరాల్లో జరిగే ఈ సమావేశాలు హైదరాబాద్‌లో రెండు సార్లు జరిగాయి. ఇటీవల 1998లో పబ్లిక్ గార్డెన్స్ వేదికగా సదస్సు జరిగింది. ఈ సారి జరిగే 77వ సదస్సు నిర్వహణ ఏర్పాట్లపై మంత్రితుమ్మల నాగేశ్వరరావు హైటెక్స్‌లో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చీఫ్ఇంజనీర్లు ఇతర ఉన్నతాధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ మెగా ఈవెంట్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి, ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు.



### ఐఆర్‌సీకి ప్రత్యేక కమిటీలు

ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సు నిర్వహణకోసం ప్రభుత్వం ప్రత్యేక కమిటీలనుఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి సలహా కమిటీకి ఛైర్మన్‌గా ఆర్అండ్‌బి ముఖ్యకార్యదర్శి స్టీరింగ్‌కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించ నున్నారు. అదే శాఖలోని 11మంది ఎస్‌ఈలను అధ్యక్షులుగా మరో 11 కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలనుంచి వివిధ రంగాలకు చెందిన 2500మంది నిపుణులు ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సుకు హాజరు కానున్నట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో పేర్కొన్నారు.

ఆంధ్రప్రభ Fri, 11 November 2016
epaper.prabhanews.com//c/14590382